షాపింగ్ చేయండి.. బహుమతులు గెలుచుకోండి

కూకట్‌పల్లి చెన్నయ్ షాపింగ్ మాల్‌లో.. సందడిగా దసరా బోనాంజా లక్కీ డ్రా

నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే సంయుక్తాధ్వర్యంలో నిర్వహణ

మియాపూర్, అక్టోబరు 13 : ''నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే'' సంయుక్తాధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా బోనాంజా డ్రా నగరంలో సందడిగా కొనసాగుతున్నది. ఈ నెల 9 నుంచి 18 వ తేదీ వరకు నగరంలోని వివిధ భాగస్వాముల అవుట్‌లెట్‌లలో డ్రా తీసే కార్యక్రమం కొనసాగుతున్నది. ఇందులో భాగంగా నాలుగో డ్రా కూకట్‌పల్లి 'ది చెన్నై షాపింగ్ మాల్'లో శుక్రవారం తీశారు. ఈ కార్యక్రమంలో నమస్తే తెలంగాణ సీజీఎం శ్రీనివాస్, జీఎం సురేందర్‌రావు, ఏజీఎంలు రాజిరెడ్డి, రాములు, మేనేజర్ సందీప్ జోషి, ది చెన్నై షాపింగ్ మాల్స్ ఇన్‌చార్జి నవీన్‌కుమార్‌శర్మ, వా యాడ్స్ ఎండీ వెంకట్రామ్, తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి ది చెన్నై షాపింగ్‌మాల్‌లో నాల్గవ లక్కీ డ్రా విజేతలను ప్రకటిస్తున్న నమస్తే తెలంగాణ సీజీఎం శ్రీనివాస్, ది చెన్నై షాపింగ్ మాల్స్ ఇన్‌చార్జి నవీన్‌కుమార్ శర్మ, వా యాడ్స్ ఎండీ వెంకట్రామ్

నాల్గవ రోజు డ్రా విజేతలు..

బి.తన్విక్	ప్రథమ బహుమతి	32 ఇంచుల టీవీ
సుమలత	ద్వితీయ బహుమతి	మొబైల్ ఫోన్
గ్రీన్ యాపిల్ మెడికల్ సిస్టమ్	తృతీయ బహుమతి	మైక్రో ఓవెన్
జి.అజయ్‌కుమార్	నాల్గవ బహుమతి	రూ. 5 వేల గిఫ్ట్ ఓచర్
శ్రావణి	ఐదవ బహుమతి	రూ. 5 వేల గిఫ్ట్ ఓచర్

షాపింగ్ చేయండి.. బహుమతులు పొందండి

ఆధునిక సంప్రదాయాల వస్త్రాభరణాలకు పేరొందిన ది చెన్నై షాపింగ్ మాల్‌లో దసరా పండుగ నేపథ్యంలో పలు ఆఫర్లను అందిస్తున్నాం. ''నమస్తే తెలంగాణ – తెలంగాణ టుడే''ల సౌజన్యంతో రోజు వారీ బంపర్ డ్రాలను నిర్వహిస్తున్నాం. ఈ నెల 9 నుంచి 18 వరకు షాపింగ్ చేసి బహుమతులను గెలుచుకోండి. పండుగను ఆనందంగా జరుపుకోండి.

- నవీన్‌కుమార్ శర్మ, ది చెన్నై షాపింగ్ మాల్స్ ఇన్‌చార్జి

అదృష్టం వరిస్తుంది

దసరా పండుగను ఆనందాల నడుమ జరుపుకోనేందుకు ''నమస్తే తెలంగాణ , తెలంగాణ టుడే'' అవకాశం కల్పిస్తున్నది. రోజువారీ బహుతులతో పాటు 20న బంపర్ డ్రా ద్వారా కారును గెలుచుకునే అవకాశం కల్పిస్తున్నాం. వినియోగదారులు నాణ్యమైన వస్త్రాల కొనుగోలుతో ఆనందాలను గెలుచుకోవాలి.

- వెంకట్రామ్, వా యాడ్స్ ఎండీ

ప్రతి ఏటా బంపర్ డ్రాల నిర్వహణ



తెలంగాణ పబ్లికేషన్స్ ద్వారా గడిచిన పది సంవత్సరాలుగా బంపర్ డ్రా నిర్వహిస్తున్నాం. కొన్ని వందల మంది ఈ డ్రా ద్వారా విజేతలుగా ఎంపికై ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది దసరాకు సైతం 10 రోజుల పాటు డ్రా నిర్వహిస్తూ.. రోజు వారీ బహుమతులను అందిస్తున్నాం. 20న నిర్వహించే బంపర్ డ్రాలో కారు విజేతను ఎంపిక చేయనున్నాం. వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని దసరాను ఆనందంగా జరుపుకోవాలి.

- సీహెచ్ శ్రీనివాస్, ఆపరేషన్స్ సీజీఎం, నమస్తే తెలంగాణ

బతుకమ్మ వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత

సిటీబ్యూరో, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ) : భారత జాగృతి హైదరాబాద్ అధ్యక్షుడు అప్పల నరేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా తెలంగాణ బతుకమ్మ వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు పాల్గొన్నారు.

నర్సరీని ప్రారంభిస్తున్న డీఐజీ డాక్టర్ డి.శ్రీనివాస్, తదితరులు

చర్లపల్లి కేంద్ర కారాగారంలో నర్సరీ ఏర్పాటు

చర్లపల్లి, అక్టోబర్ 13 : చర్లపల్లి కేంద్ర కారాగారం అవరణలో వివిధ రకాలైన ఇరువై వేల మొక్కలతో నర్సరీని ఏర్పాటు చేశామని జైళ్ల శాఖ హైదరాబాద్ రెంజ్ డీఐజీ డాక్టర్ డీ.శ్రీనివాస్ పేర్కొన్నారు. చర్లపల్లి కేంద్ర కారాగారం అవరణలో ఖైదీలు, జైలు అధికారులు ఏర్పాటు చేసిన నర్సరీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైళ్ల శాఖలో ఖైదీల సంక్షేమం, వారి ప్రవర్తనలో మార్పులు తీసుకువచ్చేందుకు పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సంతోష్‌కుమార్‌రాయ్, ఖైదీల వ్యవసాయక్షేత్రం సూపరింటెండెంట్ కళాసాగర్, డిప్యూటీ సూపరింటెండెంట్ శశికాంత్, జైలర్లు గొట్టి రామకృష్ణ, పరుశురాములు, సత్తయ్య, డిప్యూటీ జైలర్ సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

బిడ్డకు జన్మనివ్వడం.. దేవుడిచ్చిన వరం

మిసెస్ మామ్స్ డైరెక్టర్, డాక్టర్ శిల్పిరెడ్డి

మిసెస్ మామ్స్ 7వ సీజన్ షురూ

మాదాపూర్, అక్టోబర్ 13 : బిడ్డకు జన్మనివ్వడం.. తల్లికి దేవుడిచ్చిన వరమని మిసెస్ మామ్స్ డైరెక్టర్, కిమ్స్ కడల్స్ క్లినికల్ డైరెక్టర్, డాక్టర్ శిల్పిరెడ్డి అన్నారు. మహిళలు గర్భాధారణ సమయంలో అనేక సమస్యలకు లోనవుతారని, గర్భంతో ఉన్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు కిమ్స్ కడల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిసెస్ మామ్స్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కొండాపూర్‌లోని కిమ్స్ కడల్స్ ఆధ్వర్యంలో శిల్పిరెడ్డి ఫౌండేషన్‌తో కలిసి మిసెస్ మామ్స్ 7వ సీజన్‌ను శుక్రవారం కిమ్స్ వైద్య బృందంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు గర్భాధారణ సమయంలో అనేక ఒడిదుడుకులు, ఒత్తిడికి గురవుతుంటారని, తరుచు ఇన్ఫెక్షన్ సోకే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. చాలా మందికి గర్భాధారణ సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియక సతమతమవుతారని, భార్య గర్భంతో ఉన్న సమయంలో భర్త సంతోషంగా ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా చూసుకోవాలన్నారు. ఒత్తిడికి గురైనట్లయితే అనారోగ్యంతో పాటు పిల్లల ఎదుగుదలలో సమస్యలు వాటిల్లే అవకాశం ఉంటుందని తెలిపారు. గర్భిణులకు కిమ్స్ అందిస్తున్న మిసెస్ మామ్స్ మంచి వేదిక అని చెప్పారు. మన దేశంలో ముఖ్యంగా మెట్రో నగరాల్లో చాలామంది మహిళలు మధుమేహం, ఊబకాయం, పీసీఓడీ లాంటి సమస్యలతో బాధపడుతున్నారని, ఇటువంటి సమస్యలు సరైన ఆహారం తీసుకోకపోవడంతో పాటు ఎక్కువ సమయం కూర్చొని ఉండటం, ఎలాంటి వ్యాయామాలు లేకపోవడంతో వస్తాయన్నారు. 6వ సీజన్‌లో 1306 మంది పేర్లను నమోదు చేసుకున్నారని తెలిపారు. మిసెస్ మామ్స్ సీజన్‌లో భార్యతో పాటు భర్త కూడా పాల్గొనాలని చెప్పారు. ఈ సారి హైదరాబాద్‌తో పాటు అక్టోబర్ 15న బెంగళూరు, 29న చెన్నై, నవంబర్ 5న విశాఖపట్నం, నవంబర్ 19, 24, 25 తేదీల్లో హైదరాబాద్‌లో మిసెస్ మామ్స్ సీజన్‌కు సంబంధించిన ఆడిషన్లు జరగుతాయని, గ్రాండ్ ఫినాలె కార్యక్రమం నవంబర్ 26న గచ్చిబౌలి శాంతి సరోవర్‌లో నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన శిశువులకు జన్మనిచ్చేందుకు ఇటువంటి కార్యక్రమంలో పాల్గొన్నట్లయితే గర్భంతో ఉన్నప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలను తెలుసుకోవడంతో పాటు అపారమైన ఆత్మవిశ్వాసం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కిమ్స్ కడల్స్‌లో మిసెస్ మామ్స్ సీజన్ 7ను ప్రారంభించిన కిమ్స్ క్లినికల్ డైరెక్టర్, డాక్టర్ శిల్పిరెడ్డి తదితరులు

అరుణోదయ విమలక్కకు..

సుద్దాల హనుమంతు జానకమ్మ జాతీయ పురస్కారం

చిక్కడపల్లి, అక్టోబర్ 13 : సుద్దాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుద్దాల హనుమంతు – జానకమ్మ జాతీయ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సుద్దాల అశోక్ తేజ నేతృత్వంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి, ప్రజానటుడు, నిర్మాత, దర్శకుడు ఆర్.నారాయణమూర్తి, రాష్ట్ర ప్రభుత్వ వాస్తు సలహాదారుడు సుద్దాల సుధాకర్ తేజ, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షుడు చింతకింది కాశీం, ప్రముఖ రచయిత్రి అయినంపూడి శ్రీలక్ష్మి హాజరై ''సుద్దాల హనుమంతు–జానకమ్మ'' జాతీయ పురస్కారాన్ని అరుణోదయ విమలక్కకు ప్రదానం చేశారు. అదేవిధంగా యాగమాటి జగన్ మోహన్ రెడ్డిని ప్రత్యేకంగా సన్మానించారు. సిటీ కాలేజీ తెలుగు శాఖ అధ్యక్షుడు కోయి కోటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మోదుగుపూలు సంపాదకులు భూపతి వెంకటేశ్వర్లు, రచ్చ భారతి, సుద్దాల ప్రభాకర బల్ల కౌముది, లాలిత్య, స్వప్న సుద్దాల, అందె భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విమలక్కకు పురస్కారం అందజేస్తున్న న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి, ఆర్.నారాయణమూర్తి, సుద్దాల అశోక్‌తేజ తదితరులు